# పరంపర

## ఆరెకపూడి (కోడూరి) కౌసల్యాదేవి

ఉదయమే మ్రోగుతున్న ఫోన్‌ని విసుగ్గా అందుకున్న రమ అవతలి కంఠాన్ని వింటూనే విసుగు దూరమై కాంతి వచ్చింది.

''అబ్బ, ఏంకొంప మునిగిందని యింత ఉదయమే లేపావు?''

అటు మాట్లాడుతున్న సుజాత సున్నితంగా నవ్వింది.

''అదృష్టవంతురాలివి. ఇంకా నిద్రపోతున్నావన్న మాట? వేకువలోనే లేస్తే గానీ తెమలని హడావుడి బతుకైపోయింది నాది.''

మాటలను వెన్నంటిన నిట్టూర్పును రమ గమనించింది.

క్షణం మౌనం.

''సుజీ. ఒక మాట అడగనా?''

''నువ్వు అడగడానికి అనుమతి కూడా కావాలా?''

''అలా ఎప్పటికప్పుడు నీది గానుగెద్దు జీవితమనీ, సుఖంలేదనీ నిట్టూర్చే బదులు పరిష్కారం ఆలోచించరాదూ?''

''ఎలాగ? పోనీ నువ్వు చెప్పు మార్గం.''

''సరే. మధ్యాహ్నం నేనూ అపర్ణా మీ యింటి కొస్తాం సరేనా?''

''ఎన్నింటికి?''

ఈ ప్రశ్న వింటూనే రమకు కోపం వచ్చేసింది.

''ఏం? ఎన్నింటికో చెప్పకపోతే పీకలోతు ఊబిలో కూరుకుపోయి వుంటావా? పిచ్చి సుజీ! మనకు సుఖానికీ వినోదాలకు అవసరమైన సమయం మనమే సృష్టించుకోవాలి, కానీ ఒకరిచ్చేది కాదు. కాస్త ఓ గంటో, అరగంటో నీ స్నేహితురాళ్ళతో నువ్వు కాలక్షేపం చేసినంత మాత్రాన నీ పతి పరమేశ్వరునికి తక్కువైపోయినదేమీ లేదు కానీ, మధ్యాహ్నం వేళల్లో స్నేహితులతో హాయిగా గడపడం నేర్చుకో. ఇంటికీ, ఒంటికీ మంచిది.''

అంటూనే కోపంగా ఫోన్ క్రెడిల్‌పై వుంచేసింది.

** ** ** **

అనుకున్నట్టుగా మధ్యాహ్నం వేళ సుజాత యింటికి బయలు దేరిన అపర్ణా, రమ అనేక విషయాలు చర్చించుకున్నారు.

''అసలు సుజాత సమస్య ఏమిటటా? భర్తకు దానిపై ప్రేమ లేదేమో?'' అని అనుమానం వెలిబుచ్చింది అపర్ణ.

''ఇంకా నయం. అసలు అంత ప్రేమ కల వాళ్ళని ఈ రోజుల్లో అరుదుగా చూస్తాం. లేటెస్ట్ ఫ్యాషన్ చీరలన్నీ నగలన్నీ ముందు ఆమె దగ్గరే వుండాలంటాడు. విరుడే ఎయిర్ కండిషన్ చేయించాడు వాళ్ళ గదిని.''

''ఇంకేమిటి మరీ?''

''పద. తినబోతూ రుచి దేనికి? నువ్వే చూస్తావు గదా ఇపుడు.''

''ఇదేమిటో క్విజ్‌లా గందరగోళంగా వుందే మిటే బాబూ?''

''ఒక విధంగా అంతే.''

రమా, అపర్ణా వచ్చిన వైనం విని సుజాత హడావుడిగా మేడ దిగి వచ్చింది.

అంతవరకూ హాయినూ, ఆ వైభవాన్ని పరిశీలనగా చూస్తున్న ఇద్దరూ, మెట్లపై సవ్వడి విని అటు చూశారు.

అపర్ణ చూపులలోని ఆశ్చర్యాన్ని పసిగట్టిన రమ, మోచేతితో పొడిచింది ఏదో సంకేతంగా.

''అదిగో తనే నా ఫ్రెండ్ సుజాత.'' అంటూ అపర్ణకు చెప్పి, ''సుజీ! నా చిన్నప్పటి స్నేహితురాలు అపర్ణ. మనస్తత్వశాస్త్రంలో డాక్టరేట్ తీసుకొంది. ఇక్కడకు ఈమధ్యే ప్రొఫెసర్‌గా వచ్చింది.'' అన్నది సుజాతతో.

నమస్కారం ప్రతి నమస్కారాలయ్యాయి.

''ఇపుడే వస్తాను. కూర్చోండి'' అని లోపలికి వెళ్ళింది సుజాత.

''మైగాడ్! ఈవిడ డబల్ గ్రాడ్యుయేట్ అంటే నమ్మాలా? ఉన్నతోద్యోగి భార్య అంటే అసలు నమ్మలేకుండా వున్నానే? పని మనిషి అనుకొన్నాను సుమా!''

వినీ వినిపించని స్వరంతో అంది అపర్ణ.

రమ అర్థయుక్తంగా నవ్వింది.

సుజాత కూల్‌డ్రింగ్స్ పట్టించుకొచ్చింది అతిథులకు.

ముగ్గురూ కూర్చొని మూడు నిముషాల కాలమైనా మాట్లాడుకొన్నారో లేదో సుజాత భర్త ఆనందరావు వచ్చాడు. అతడి వెంట అతిథులు కూడా వచ్చారు ఎవరెవరో.

''ఓ! మీ స్నేహితులు వచ్చారా? గుడ్''— అన్నాడు లాంఛనప్రాయంగా. మర్యాదకు మాత్రం నమస్కరించాడు అపర్ణా, రమలకు.

తన స్నేహితులకు ఎవరెవరికి ఏం పంపించాలో భార్యకు చెబుతూ తాను ముందు గదిలోకి నడిచాడు.

ఒకరికి కాఫీ బిస్కెట్లు, మరొకరికి హార్లిక్స్ దోసెలు, ఇంకొకరికి టీ వేడి పకోడీ.

''పకోడీలూ, కాఫీ సిద్ధంగా వున్నాయి. అందరికీ అవే సర్దుకోలేరూ?'' మెల్లగా అడిగింది సుజాత.

ఆనంద్ వెనక్కు వచ్చాడు.

''లేదు సుజీ! వాళ్ళ టేస్ట్ తెలిసుండే అలా మొక్కుబడిగా ఎలా ఇస్తాం? మన బిజినెస్‌కు వాళ్ళ అవసరాలు చాలా వున్నాయి. క్రొత్త బ్రాంచి ఓపెనింగ్ విషయంలో సలహాలు నిమిత్తం రప్పించాను వాళ్ళని. మూర్ఖాం వాళ్ళున్న వారం రోజుల పాటూ ఎవరైనా వంట మనిషి ప్రత్యేకంగా దొరుకుతాడేమో!''

''నా బ్రతుక్కి వంట మనిషి కూడాను. బాబోయ్! వారం రోజులుంటారా? ఏ హోటల్ లోనో ఏర్పాటుచేయండి. నా వల్లకాదు.''

''డోంట్ బి సిల్లీ. ఒకటి రెండు హోటల్ డిన్నర్స్ ఎటూ తప్పదనుకో. అయినా పూర్తిగా హోటల్‌లో పెట్టలేం. తెలుసుగా? అవసరాలు. అంతే మన లాభాలకేగా?''

''సరే తప్పేదేముంది?''

ఉస్సురనుకొంటూ సుజాత వెళ్ళి అరగంట తరువాత తిరిగి వచ్చింది భర్త పురమాయించిన వస్తు

సముదాయంతో.

"సారీ! మీకు బోర్‌గా వుందా?"— అంది వచ్చి రమ ప్రకన కూర్చుంటూ.

తిరగవేస్తున్న పత్రికలు ప్రక్కకు పెట్టి, సుజాత అందించిన పకోడీల ప్లేటు తీసుకుంటూ జాలిగా చూసింది అపర్ణ.

అది భరించలేనట్టు చూపులు ప్రక్కకు మరల్చింది సుజాత.

ముందు గదిలో ఆనందరావూ స్నేహితులూ కోలాహలంగా పేక ఆడుతున్న హోరు వినవస్తోంది.

గుమాస్తా లోపలికి వచ్చి ఫ్రిజ్ నుంచి పళ్ళూ, అల్మైరా నుంచి హాట్ డ్రింక్సూ, వైన్ పెట్టూ తీసుకెళుతున్నాడు.

అపర్ణా రమా ముఖ ముఖాలు చేసుకొన్నారు.


"ఏమిటి? కాఫీలు టీలూ, ఉపాహారాలు, హాట్ డ్రింక్స్ అన్నీ ఒకేసారి!"

అపర్ణ మాటలు అర్ధోక్తితోనే ఆగాయి.

విరక్తిగా చిరుహాసం చేసింది సుజాత.

"మామూలు మనిషి మామూలు సంపాదనతో మామూలు తిండి తింటాడు. ఒక్కోసారి అదీ లేక అలమటిస్తాడు. మరి ఎక్కువ సంపాదించి, ఇంకా ఇంకా బ్రాంచిలు పెట్టే వాళ్ళు ఎక్కువ తిని తాగాలేమోగా?"

ఆ మాటలు సాధారణంగానే వినిపించినా ఆ వెనుక ధ్వనిస్తున్న అక్కసును అపర్ణ గ్రహించగలిగింది.





సంభాషణా తీరును మార్చవలసిన అగత్యం కనిపించింది అపర్ణకు.

"ఎందరు సంతానం మీకు?"అంది.

"ముగ్గురు. అరుగో రానే వచ్చారు."

స్కూళ్ళ నుంచి అలసి వచ్చిన ముగ్గురూ పుస్తకాల సంచులను తలో సోఫాలో పడేశారు. నౌకరు వచ్చి బూట్లూ, సాక్సూ విప్పి స్నానాలకు రమ్మన్నాడు వాళ్ళని.

"చెయ్యం. నువ్వు పో! మేం ఆడుకోవాలి." ముక్త కంఠంతో అన్నారు.

ఒకరికి పాలూ, ఇద్దరికి హార్లిక్సూ తెచ్చి యిచ్చింది సుజాత.

"వద్దు కూల్ డ్రింక్ కావాలి. ఐస్‌క్రీం కావాలి" అని కొంతసేపు మారాం చేసి తల్లి నచ్చజెప్పిన తర్వాత అవి తీసుకున్నారు.

ప్రక్కగది తెర తొలగించుకుంటూ సుజాత అత్తగారు వచ్చింది.

"ఏమిటే పిల్లల పేచీ? వెళ్ళమ్మా సుజీ. నువ్వు చేయిస్తే స్నానాలు చేస్తారు. నౌకరు మాట వినాడు విన్నారా?" అన్నది కోడలిని.

మారుమాట్లాడకుండా పిల్లలతో లోపలికి నడిచింది.

అప్పుడు ఆ వృద్ధురాలు రమను పలకరించి, అపర్ణ గురించిన వివరం విని సంతోషం వ్యక్తం చేస్తూ ఎదుట కూర్చుని మాటలు ప్రారంభించింది.

"అయితే మీరిద్దరూ ఉద్యోగాలు చేస్తున్నారన్న మాట"

"ఔనండి" అంది అపర్ణ నమ్రతగా.

"మా కోడలు సుజాత కూడా ఎమ్మే పాసైంది. కానీ ఉద్యోగం అవసరం లేదు"

సమాధానాలు చెప్పవద్దన్నట్లుగా రమ చేసిన కనుసైగను గ్రహించిన అపర్ణ మౌనంగా వినసాగింది.

"మా సుజీ చాలా మంచిదమ్మా. నాకు కోడలు కాదు. కూతురే అన్నట్లుగా వుంటుంది. ఇంత ఐశ్వర్యం ఉన్నా భర్తకూ, బిడ్డలకూ, బంధువులకూ అన్నీ తనే స్వయంగా అమరుస్తుంది. ఇల్లే కైలాసం నా కోడలికి."

రమా, అపర్ణా నవ్వుకున్నారు వృద్ధురాలు గమనించకుండా.

పిల్లలను నవరించి ఆటలకు పంపి, ఉస్సురనుకుంటూ వచ్చి కూర్చుంది సుజాత. అత్తగారికి టీ, టిఫినూ తేవడం మరవలేదు.

ముసలామె ముఖమంతా సంతోషం వర్తించింది.

"చూశారా? మా కోడలిని పొగుడుకోవటం కాదు. ఎవరికి ఏ సమయంలో ఏం కావాలో అన్నీ అలా అలా అమర్చేస్తుంది"

అపర్ణ, సుజాత ముఖభావాలను పరీక్షించ ప్రయత్నించింది. కానీ, సుజాత అందుకు అవకాశమివ్వకుండా ఏదో పత్రికలో తల దూర్చింది.

"సుజీ" అంటూ ఆనందరావు వచ్చాడు లోపలికి




చిత్రం: డి.యస్.రావ్, గన్నవరం

"మేము పిక్చర్‌కి వెళ్తున్నాం. డిన్నర్ ఇంట్లోనే యివాళ వాళ్ళకి. ఏర్పాట్లు బాగుండాలి సుమా. నా సెక్రటరీ వస్తుంది. మెనూ తనకి తెలుసు. ఇద్దరూ కలిసి యే లోపం లేకుండా బాగా తయారు చెయ్యాలి అన్నీ"

"అలాగే"

నవ్వుతూనే అన్నప్పటికీ సుజాత కంఠ స్వరంలో జీవం లేదు.

"ఇందాక నువ్వు టిఫిన్లూ, డ్రింకులూ నిమిషాల్లో తయారు చేసి ఇచ్చావు కదూ? వాళ్ళు నిన్నెంత పొగుడుతున్నారో తెలుసా? ఇంటి అలంకరణ చాలా బాగుందని కూడా అంటున్నారు మరి వస్తాం"

"అలాగే"

వెళ్తూ వెళ్తూ ముందు హాల్లో నుంచి బిగ్గరగా అన్నాడు. "సుజాతా పిల్లలు ఆటల్లో పడ్డారు. వాళ్ళచేత మరి హోమ్‌వర్క్ చేయించవూ? మళ్ళీ మనం డిన్నర్‌లో వుంటే వాళ్ళు నిద్రపోతారు"

"చేయిస్తాను లెండి"

ఆనందరావు కారు అలా వెళ్ళింది. ఇలా పిల్లలు బిలబలా వచ్చారు లోపలకి.

"మమ్మీ మనమూ వెళ్దాం సినిమాకి"

"మరోసారి. ఇప్పుడు చదువుకోవాలిగా?"

"కాదు"

ఏడుపులూ, తల్లి బ్రతిమాలుడు జరుగుతుండగా ఆఫీస్ సెక్రటరీ వచ్చింది.

"రాత్రి డిన్నర్ ఏర్పాట్లు గురించి వచ్చాను మేడమ్. ఐస్‌క్రీం బజార్లో ఆర్డరిచ్చాను. మన తయారీ వద్దన్నారు బాస్" అంటూ తయారు చేయవలసిన పదార్థాల పట్టిక కానన్ను-సుజాతకు అందించింది.

రమలేచి నిలబడింది.

"సారీ సుజాతా! నువ్వు మరీ బిజీగా వున్న రోజున మేం వచ్చాం అనుకుంటాను"

"ఇంకా నయం. ఇదొక సనా ఇద్దరు అతిథులకేగా భోజనం? మా రోజుల్లో లాగా రోజంతా కట్టెలు పొయ్యిమీద గుండిగలు వండి వందల మందికి వార్చి వడ్డించడం లేదుగా మీరీ రోజుల్లో"

సుజాత అత్తగారి మాటలకు ఎవ్వరూ పలకలేదు

"వెళ్తామండీ" అన్నది అపర్ణ చేతులు జోడిస్తూ.

"ఇద్దరికీ బొట్టుపెట్టి పంపమ్మా" అంది అత్తగారు. మరలా సుజాత ఆ ఆదేశాన్ని అక్షరాలా పాటించి సాగనంపటానికి గేటు దాకా వచ్చింది.

"ఏమిటాలోచిస్తున్నావు?"

"ఏమీ లేదు. పెళ్ళి కాకముందు సుజాత ఎలా వుండేదో తెలుసా? చైతన్యానికి వ్యాఖ్యాత అది. ఎప్పుడు యింటికి వెళ్ళినా "ఇంకా కూర్చో. ఇంకా కూర్చో" అని వదిలి పెట్టేది కాదు ఎవ్వరినీ. ఇప్పుడు మనను వెళ్తామన్నదే చాలన్నట్లు సాగనంపింది"

అటువంటి మనిషి బతుకిలాగైపోయింది పాపం. చూస్తే తెలియడం లేదూ? నువ్వు చెప్పినప్పుడు యేమో అనుకొన్నాను గాని అంతా కళ్ళారా చూశాను కదా!"

"అటు హోమ్‌వర్కు అంటాడు, ఇటు డిన్నర్ అంటాడు. అసలా ఆనందరావు ఉద్దేశ్యమేమిటటా?

"అదే మరి పైకి భర్తమటుకు భర్తా, అత్తగారు మటుకు అత్తగారూ విపరీతంగా పొగిడి సుజాతను జోకొడ్తున్నారనిపిస్తోంది"

"మరి సుజాత కొంతైనా తన స్వతంత్ర అభిప్రాయమూ, సాధక బాధకాలూ చెప్పకోకుండా అలా మూగగా ఆజ్ఞాపాలన చేస్తుందెందుకూ? అందుకే మనస్తత్వ శాస్త్ర పట్టభద్రురాలివి కదా నువ్వేమైనా అర్థం చేసుకుని ఉపాయం చెప్తావేమోనని నిన్ను ఇవేళ ఇక్కడికి తెచ్చింది.

"......"

## బోల్డు ఇస్తేనే బోల్డుగా...

హీరోయిన్ని నిర్మాత మందలించాడు

"చూడమ్మా, ఆ హీరోగారు శృంగారం సీన్లలో ఎంత బోల్డుగా నటిస్తున్నారో, నీవు కూడా అలా నటించాలి!"

"ఆ... నటిస్తానండి, నా క్కూడా 20 లక్షలు ఇస్తే అంతకంటే బోల్డుగా నటిస్తాను, కాని నాకు మీరు ఇచ్చేది ఒకటిన్నర లక్షే కదా!"

—ఇ.వి.రమణ

'మాట్లాడవేమిటి అపర్ణా?"

"నా స్నేహితురాలి మావని కారోగ్యం గురించి బెంగలేదులే ఆవిడ శుభ్రంగా వుంది"

"మరి?"

"ఆ విషయం కాసేపు వదిలి రిలాక్స్ అవుదామా?"

"ఒకే. ఏం చేద్దాం?"

"ఏముందీ? మా ఇంటికి వెళ్దాం. కాస్సేపు విడియో చూద్దాం. కొత్త కాసెట్స్ తెచ్చాను"

"పద"

* * * *


ఇద్దరమూ అపర్ణ యింటికి వచ్చేటప్పటికి అపర్ణ తమ్ముడు ఇదో ఇంగ్లీషు ఫిల్మ్ చూస్తున్నాడు విడియో మీద.

అపర్ణ తల్లి ఓ ప్రక్కగా కూర్చుని కూరలు తరుగుతున్నది.

"వాడిని అది చూడనియ్యమ్మా ఇప్పుడు వద్దంటే రాద్ధాంతం చేస్తాడు" అంది తల్లి అపర్ణతో.

"నాకేం వాడి ఖర్మ. యెల్లుండి నుంచేగా వాడి పరీక్షలు" అంటూ కూర్చోబోయిన అపర్ణతో మళ్ళీ ఆమె అంది.

"అయినా టీవీలో, విడియోలో ఇంట్లో వున్న




తర్వాత చూడవద్దంటే మానతారా? నేను వద్దంటే వినకుండా కొన్నాను" మాటల వెనక నిష్ఠూరం ధ్వనించింది.

"సంపాదిస్తోంది. తన యిష్టం. డబ్బు రూపంలో వుంటే మనం ఖర్చు చేస్తామని అపర్ణ భయం." అంటూ అప్పుడే లోపలికి వచ్చిన వ్యక్తి అపర్ణకంటే నాలుగేళ్ళు పెద్దవాడైన అన్న గోపాలం.

"ఓ మీ అన్నయ్యా కదూ! ఇప్పుడేం చేస్తున్నారు? అంటూ ఉత్సుకతతో అడిగింది" రమ.

గోపాలం ముఖం క్రోధ పూరితమైంది.

"ఆడాళ్ళు ఎంతైనా పుస్తకాల పురుగులు. మాకూ అదే పనా? ఏదో ఒక గొడవలో తిరగాల్సిన వాళ్ళం"

అపర్ణ కంగారుగా చూసింది రమవైపు. అయోమయంగా చూస్తున్న రమతో అంది.

"రా నా గదిలో కూర్చుందాం"

"అపర్ణా కాస్త కాఫీ పెట్టు అందరికీ. నా స్నేహితురాలు కూడా వచ్చిందిగా? ఆ అమ్మాయికి కూడా ఇవ్వు"

"మేం తాగే వచ్చాంలే. కాస్సేపు కూర్చుంటాం"

"అయితే మాకియ్యమ్మా. వాడు మగబిడ్డ. బయటి నుండి వచ్చాడు చూశావుగా? రమ కూర్చుంటుందిలే. ముందు కాఫీ పెట్టు నువ్వు.

అపర్ణ కాఫీ తయారు చేసేవరకూ కుర్చీపై కూర్చున్నట్టు గడిపిన రమ ఆ యింట ఏమీ తీసుకోలేదు.

Deevali Greetings



"ఇంతకు ముందేగా సుజాత యింట్లో తీసుకున్నాం?" అంటూ మృదువుగానే తిరస్కరించింది.

"పద మా ఇంట్లో కాస్సేపు హాయిగా కూర్చుందాం రాగలవా? నీకింకా ఏమైనా పనులున్నాయా ఇంట్లో చెయ్యవలసినవి?"

రమ మాటలలోని కినుకను గ్రహించిన అపర్ణ బాధాతప్త స్వరంతో అన్నది.

"రమా. కొన్నితరహాల మనుషులూ కుటుంబాలూ ఇక మారరు. అందుకు మనం బాధపడి ప్రయోజనం లేదు."

"ఔనౌను. ఇలా సరిపెట్టుకు బ్రతకడానికి నీకు నా మనస్తత్వ పట్టం బాగా ఉపయోగిస్తుందను కుంటాను. పద. మా ఇంట్లో చూద్దాం వీడియో."

"సరే పద. కోపంలో వున్నావు."

"మళ్ళీ ఎక్కడికే అపర్ణా"?

అని తల్లి అడిగిన దానికి ఏదో సాకు చెప్పి బయల్దేరింది అపర్ణ.

"ప్రొఫెసర్‌గిరి చేస్తున్న నువ్వు బలాదూరు తిరిగొచ్చిన వాళ్ళకి చాకిరీ చెయ్యాలా? వాళ్ళు మగ బిడ్డలా? ఏం ఉద్యోగమయ్యా, అంటే అలా ఎగిరి పడ్డాడేమిటి నీ అన్న? చేతకానితనాన్ని కప్పిపుచ్చుకుంటున్నాడన్న మాట అలా. ఇవేం మనస్తత్వాలు మీ వాళ్ళవి?"

అంటూ దారి పొడుగునా రమ సణుగుతూనే వుంది. అపర్ణ మౌనంగా, బరువైన నిరుత్సాహంతో విన్నదే కానీ బదులు పలకలేదు.

ఇల్లు చేరగానే ఫ్రిజ్‌లో సిద్ధంగా వున్న ఐస్ క్రీమ్ తీసి యిచ్చింది రమ.

"ఈ రంగుల ఫ్రిజ్ మళ్ళీ కొత్తగా కొన్నావా?" అని అడిగింది అపర్ణ ఆశ్చర్యంగా.

"ఔను. పాతది బెడ్‌రూమ్‌లోకి ప్రత్యేకంగా పెట్టేశాను. ఇది డ్రాయింగ్ రూమ్‌లోకి తీసుకున్నాను."

"అదృష్టవంతురాలివే. తరగని ఐశ్వర్యమాయె!"

"నీ ముఖం. నెలనెలా నాలుగు వేలకి పైగా సంపాదిస్తున్నావు. ఇంకా ట్యూషన్స్. నీకేం తక్కువ? ఏటొచ్చి 'ఆడవాళ్ళం' అంటూ వెనక్కు తగ్గి సంపాదనంతా ఎవరి చేతిలోనో పోయడం మనలో చాలా మంది చేస్తున్న తప్పిదునని. నీ రాబడితో నెల నెలా నువ్వూ ఒక వస్తువు కొనవచ్చు. తెలుసా?"

"ఔననుకో......"

నిద్రపోతున్న రమ భర్త లేచి రావడంతో స్నేహితురాండ్ర సంభాషణ తాత్కాలికంగా ఆగింది.

"ఎక్కడికెళ్ళావు రమా? మధ్యాహ్నం ఫోన్ చేశాను ఫ్యాక్టరీ నుంచి" అన్నాడు రమ భర్త శేఖరం.

"నా ఫ్రెండ్ సుజాత యింటికి. ఏం యెందుకు"?

'వీడియో'లో కేసెట్ అమరుస్తూ అంది రమ.

"ఏం లేదు. నా పాత ఫ్రెండ్ ఒకతను ఈరోజు అనుకోకుండా కలిశాడు. ఏదో పనిమీద వచ్చాడట. నిన్నూ ఇంటినీ చూపిద్దాం అను కొన్నాను."

"అలాగా? వెళ్ళిపోయారా?"

"లేదు. రేపే వెళ్ళిపోతాడట. ఇంట్లో ఆడ వాళ్ళకి ఇక్కడి నుంచి ఏమైనా నగలూ బట్టలూ తీసుకెళ్ళాలనుకుంటున్నాడట. నిన్ను సెలక్ట్ చేసి పెట్ట మంటున్నాడు."

"అబ్బ. షాపింగ్ అంటే నాకు విసుగని చెప్పలేదా మీరు?"

"పోదూ బడాయి. ఫ్రెండ్‌కి అలా చెప్తే ఏం బాగుంటుంది? నువ్వూ ఏమైనా కొనుక్కో వచ్చు. ఓ గంటలోనో, అరగంటలోనో వచ్చేస్తాడతగాడు. గెస్ట్ హౌస్‌లో నిద్రపోతున్నాడు. నేను యింకా నిద్రపోయే వాడినే నువ్వు రాకపోతే."

"అయితే నే వెళ్తాను రమా" అంటూ లేచింది అంతా వింటున్న అపర్ణ.

"ఎందుకూ? ఇది కాస్సేపైనా చూద్దాం కూర్చో. చూద్దామనేగా పాపం నిన్ను అంత దూరం నుంచి లాక్కొచ్చాను?"

"అలా అనకు రమా" అంటూ శేఖర్ బ్రతిమాలుతున్నట్టు అన్నాడు." తీరా నా ఫ్రెండ్ వచ్చేస్తే బాగుండదు. ముందు తయారైరా. ఆవిడ చూస్తుంటారు..."

"సరే". అంటూ "నువ్వు కూర్చో అపర్ణా" అన్నది రమ.

"అన్నట్టు రమా. ముందు ఒకప్పు వేడి కాఫీ ప్రసాదించవోయ్."

అంటూ శేఖర్ దినపత్రిక చేతికి తీసికొని సోఫాలో వాలుతూ సిగరెట్ ముట్టించాడు.

ఇక భరించలేని అపర్ణ గుమ్మం వైపు నడుస్తూ అంది.

"హడావుడి పడకు రమా! తీరిగ్గా చేసుకో పనులు — నే వెళ్తున్నాను."

"అయ్యో వెళ్ళిపోతున్నారా అపర్ణగారూ?" అంటూ నామమాత్రంగా అన్నాడు శేఖర్. "కారులో పంపించు రమా ఆవిడని."

"కాస్సేపు పోయాక వెళ్ళకూడదా ఏం?" అంటూ రమ అపర్ణ వెనకే వచ్చింది వీధి గేటు వరకూ.

"ఫర్వాలేదు. నే వెళ్ళగలను. కారు వద్దులే."

"కొంపదీసి కోపంగానీ రాలేదు కదా అపర్ణా?"

"నీ ముఖం. దేనికీ కోపం?"

అంటున్న అపర్ణ ముఖం నిర్మలంగా వుంది.

"నిజంగా? ఏమీ అనుకోవుగా?" అంటున్న రమ ముఖంలో కొంచెం బాధ కూడా లేదు.

అన్నట్టు సుజాత విషయం ఆలోచిస్తావుగా?" అన్నది తిరిగి రమ.

అపర్ణ నవ్వుకుంటూ రెండడుగులు వెనక్కి వేసి రమను రెండు క్షణాలు పరిశీలనగా చూసింది అపర్ణ.

"రమా. సుజాతను గురించి ప్రత్యేకంగా ఆలోచించేదేముంది? నీకూ, సుజాతకూ తేడా ఏముంది? ఇప్పుడు నీ భర్త ప్రవర్తన గురించి నువ్వు బాధపడడం లేదే?"

"అపర్ణా!"

"ఔను రమా. ఇంగితం తెలిసిన వాళ్ళు దేనికీ

## రివల్యూషన్


"ఈ నాటి మన సినిమాలు దేనికి పనికి వస్తున్నాయి?"

"సెక్స్ రివల్యూషన్ తీసుకురావడానికి ఉపయోగ పడుతున్నాయి!"

"మరి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు?"

"టాక్సు రివల్యూషన్ తీసుకురావడానికి ఉపయోగ పడుతున్నాయి. ఉదాహరణకి సైకిల్సుకు 'లైఫ్ టాక్స్' కట్టడం!"

—ఇ.వి.రమణ




అంత త్వరగా బాధపడరు. ఎదుటి వారిని తప్పు పట్టరు. సుజాత భర్త మనల్ని కూర్చుని మాట్లాడే అవకాశమిచ్చారు. నీ భర్త అదే యివ్వలేదు."

"అపర్ణా!" అన్నది సిగ్గిలిపోతున్నట్టు రమ.

"ఆగు. నిన్ను అభిమానపడి ఇష్టపడతడితో పోట్లాడమని కాదు చెప్పేది. పరిస్థితి అటువంటిది. అది నువ్వూ, నేనూ అర్థం చేసుకొన్నట్టు సుజాత, అర్థం చేసుకోక అనవసరంగా ఏవేవో ఊహించుకుని ముఖం బాధగా పెట్టుకు తిరగడమూ, నీ లాంటి వాళ్ళు అనవసర సానుభూతి ఒలికించడమూ ఒక వేదిక అయిపోయిందీ మధ్య."

"కానీ..."

"ఏమిటి 'కానీ' రమా? పిందు ఏర్పాట్ల నిమిత్తం ఇంట్లో వున్న నౌకర్లూ గుమాస్తా చాల రన్నట్టు ఆఫీసు సెక్రటరీ కూడా సాయం పంపాడు ఆ మహానుభావుడు. ఇంకా సుజాతకు కావలసిందేమిటి? జీవన వైభవాలన్నీ వెల్లువలా ముంచేత్తుతున్న ఆవిడకు ఏదో నిస్పృహ ఎందుకూ? అతి ధనిక దర్జాలతో కూడిన జీవితం కావాలనుకున్న స్త్రీలు మరి ఆ మట్టూ వున్న హడావుడులూ, పద్ధతులూ కూడా పాటించడానికి సంసిద్ధులై వుండాలి. ఉన్నత పదవిలోగానీ, వర్తక వ్యాపారాల్లో గానీ లేదా మరే యితర గొప్ప వ్యాపకం కలిగి వున్న వ్యక్తిని గానీ జీవన



భాగస్వామిగా యెన్నుకున్న వారు ఆ భాగస్వామికి నీడలా మసలు కొంటేగానీ, వారి జీవన రథం సాఫీగా నడవదు. ఆ ఇంగితం తెలియని సుజాతది అర్థం లేని బాధ అవక తప్పదు."

"అంతేనా?"

"ఔను. భర్త అవసరాలూ, ఇంటి పెద్దల సేవా, పిల్లల సంరక్షణా చూసుకోవడమనేది ఆ స్త్రీ మనః స్థితిపై ఆధారపడి వుంటాయి. అదృష్టమనుకొంటే అదృష్టం, భారమనుకొంటే భారమే. ఉద్యోగ బాధలు తెలిసిన స్త్రీలు సుజాత వంటి వారినీ, నీ వంటి వారినీ చూసి అసూయ చెందుతారు."

"సుజాతకూ నాకూ పోలికేమిటిలే. నాకటువంటి బాధలే లేవు. మహారాణిలా వున్నాను" గర్వంగా అన్నది రమ.

చిన్నగా నవ్వింది అపర్ణ.

"తథాస్తు రమా. ఆ తృప్తే నీకు జీవితాంతం వుండాలని స్నేహితురాలిగా కాంక్షిస్తున్నాను. నా స్థానంలోనే గనుక సుజాత వుంటే ఇపుడేమయ్యేది?" హాయిగా యింట్లో నిద్రపోయిన మీకు, బయట తిరిగి అలసి వచ్చిన నేను కాఫీ చేసి యివ్వాలా? మీరెందుకు చెయ్యరూ! నా స్నేహితురాల్ని వదలి నీ స్నేహితుడి కోసం ఎందుకు రావాలి"? అని బాధపడేది. కాని నువ్వు అలా అనవు. నీలో మానసిక పరిణతి వున్నది గనుక.

రమ అవాక్కుగా చూడసాగింది అపర్ణ వైపు.

ఆమె భుజంపై సస్నేహంగా తట్టుతూ అంది అపర్ణ.

"ఇది మన పరంపర రమా. 'అది తెండి, ఇది చేయండి' అంటూ బయట పనులు మనం మగవారికి చెప్పినట్లే 'కాఫీ చెయ్యి, భోజనం పెట్టు' అంటూ మగవారు, ఆడవాళ్ళకు చెప్తారు. ఇవి ఎంతటి మహామనుషులలోనైనా వుండే మామూలు వారసత్వ గుణాలు."


When only the best is really good enough

Dyanora®

Black & White Portable TV

T 408P SERIES



T 491 MARK I



Quintrix

THE ZERO-ERROR MARVEL FROM DYANORA



Authorised Dealer: KAMISETTY ENTERPRISES
13-394, Y.V. Street, Cuddapah - 516 001. Phones: 3537, 2658